క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు

సిద్దవటం : మండలంలోని కనుమలోపల్లె గ్రామ సమీపంలో ఉన్న శ్రీ మందగిరి శనేశ్వరస్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి తెల్లవారుజాము నుంచే పూజలు నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహవాచనం, క్షీరాభిషేకం, తైలాభిషేకం వంటి పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి తైలాభిషేకం పూజలు నిర్వహించారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి శనేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లక్ష్మీనరసింహస్వామికి..

చిన్నమండెం : మండలంలోని జల్లావాండ్లపల్లె గ్రామంలో ఉన్న శ్రీ మండెం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్ మూర్తిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సమీప ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

అఘోరలింగేశ్వరుడికి..

రాయచోటిటౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఉన్న అఘోరలింగేశ్వరుడికి శనివారం మాస శివరాత్రి పూజలు నిర్వహించారు. ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం అఘోరలింగేశ్వరుడిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.

విరూపాక్షమ్మ జాతర ప్రారంభం

చిన్నమండెం : మండల పరిధిలోని పడమటికోన గ్రామం బోరెడ్డిగారిపల్లెలో ఉన్న శ్రీ విరూపాక్షమ్మ తల్లి జాతర మహోత్సవం శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అమ్మవారిని పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా సయ్యద్ రియాజ్

రాయచోటి అర్బన్ : 2023–2024 రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా సయ్యద్ రియాజ్ ఎన్నికయ్యారు. శనివారం రాయచోటి రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపికైంది. క్లబ్ అధ్యక్షుడిగా సయ్యద్ నిజాముద్దీన్, కార్యదర్శిగా పఠాన్ షౌకత్ అలీఖాన్, కోశాధికారిగా మనోజ్ ఎన్నికయ్యారు. కాగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం రాత్రి స్థానిక మిలన్ ఫంక్షన్ హాల్‌లో జరుగనుంది.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

సంబేపల్లె : మండల పరిధిలోని గురిగింజకుంట గ్రామ సచివాలయ సమీపంలోని క్రీడా మైదానంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీడీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్‌రెడ్డి, అన్నారెడ్డి, నాయకులు శ్రీనివాసులరెడ్డి, ద్వారకనాథరెడ్డి, అమరనాథరెడ్డి, ఆర్గనైజర్ శ్రీకాంత్‌రెడ్డి, సుదర్శనరెడ్డి, డి.రఘుపతి, జేసీఎస్ కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించండి

రామాపురం : జగనన్న గోరుముద్ద పథకంలో నాణ్యతను పాటించాలని తహసీల్దార్ అరవింద్ కిషోర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. సమావేశంలో ఎంఈఓలు రామకృష్ణుడు, జయచంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్య, క్రీడల్లో సమానంగా రాణించాలి

రాయచోటి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా సమానంగా రాణించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన జీఎండీ రఫీ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు ఫయాజ్‌బాషా, ఫయాజుర్‌రెహమాన్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మదనపల్లె పరిశీలకులు బేపారి మహమ్మద్‌ఖాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్, సుగవాసి శ్యామ్, బీసీ సెల్ విజయభాస్కర్, కోఆప్షన్ అయ్యవారురెడ్డి, హజరత్ ఖాదర్‌వలీ, టోర్నమెంట్ నిర్వాహకులు జీఎండీ ఇమ్రాన్, ఇర్షాద్, నాయకులు సిద్ధారెడ్డి, మల్‌రెడ్డి, కొత్తిమీర ప్రసాద్, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, ఇంతియాజ్, జావీద్, అమీర్, మాజ్, ఫకీరా, జుల్‌ఫక్రుద్దీన్, చాను, మస్తాన్, అమీర్ పాల్గొన్నారు.

నేడు రంగంపల్లెలో జగనన్న సురక్ష

పుల్లంపేట: మండల పరిధిలోని రంగంపల్లెలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఘురాం తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పాలన



రైల్వేకోడూరు : ధృవీకరణ పత్రాలను అందిస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



రాజంపేట టౌన్ : లబ్ధిదారులకు సర్టిఫికెట్ అందచేస్తున్న మేడా, ఆకేపాటి

రైల్వేకోడూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం కోడూరు మండలంలోని ఓబనపల్లె -2 గ్రామ సచివాలయ ఆవరణలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను, అవసరాలను గుర్తించి పరిష్కార దిశగా జగనన్న సురక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, తహసీల్దారు రామ్మోహన్, ఈవో పీఆర్డీ నాగార్జున, సర్పంచ్ లలితమ్మ, ఎంపీటీసీ క్రిష్ణవేణి, ధనుంజయనాయుడు, కస్తూరి నాగేశ్వర నాయుడు, ప్రతాప్‌రెడ్డి, ప్రహ్లాద, శ్రీనాథ్, రామాంజనేయులు, వెంకటేష్, మణి, పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన నడుస్తోందని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం వైకోట గ్రామంలో నిర్వహించిన జగననన సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు పంజం సుకుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ సీఎం జగన్ మహిళాపక్షపాతి అని, మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలని ఆయన సంక్షేమ పథకాలన్నీ దాదాపు మహిళల పేరుపైనే అందిస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా నేరుగా సంక్షేమ పథకాలను, నగదును మహిళల అకౌంట్లలో జమ చేస్తున్నారని చెప్పారు.

పవన్ చంద్రబాబు రాసిన స్క్రిప్టును చదువుతున్నాడు

వలంటీర్లు కష్టపడి తమ పరిధిలోని 50 కుటుంబాలకు సేవ అందిస్తూ కరోనా సమయంలో దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అటువంటి వలంటీర్లపై పవన్ కల్యాణ్ నోరుపారేసుకోవడం తగదన్నారు. ఆయన నిలకడలేని మనిషి అని, చంద్రబాబు రాసిన స్క్రిప్టును చదువుతున్నాడని విమర్శించారు. అసలు వాళ్లు ప్రజలకు ఏమి చేస్తామో చెప్పకుండా మతిభ్రమించి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు అడ్డుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య, ప్రత్యేక అధికారి నాగభూషణం, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ సుంకేశుల రఫీ, జేసీఎస్ కన్వీనర్ అమరేశ్వర రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటరామరాజు, మధు, వెంకటేష్, దేశయ్య, పంచాయతీ కార్యదర్శులు మమత, సుబ్రమణ్యం, పాల్గొన్నారు.

అందరి జీవితాల్లో వెలుగు నింపాలన్నదే సీఎం ఆశయం

రాజంపేట టౌన్ : అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. మండలంలోని కొల్లావారిపల్లెలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పాల్గొని ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్లు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశ పెట్టినన్ని పథకాలు దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేవన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ గంగిరెడ్డి, మండల కో–ఆప్షన్ గౌస్‌బాషా, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ డైరెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, దాసరి పెంచలయ్య, సత్యాల రామకృష్ణ, దండు గోపి, మలిశెట్టి శ్రీనివాసులుగౌడ్, పాపినేని విశ్వనాథరెడ్డి, పోలి మురళీరెడ్డి పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండల పరిధిలోని గుట్టపల్లె, ఎస్.సోమవరం సచివాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి డ్వామా పీడీ మద్దిలేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరం రెడ్డి, జెడ్పీటీసీ కవిత, మండల ఉపాధ్యక్షుడు రవీంద్రనాయుడు, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డివెంకటరమణారెడ్డి, రమేశ్‌రెడ్డి మాజీ సర్పంచ్ పాలవెంకట్రమణ, ఆంజనేయులు, తహసీల్దార్ మహేశ్వరీభాయ్, ఎంపీడీవో నరసింహులు పాల్గొన్నారు.

వీరబల్లెలో..

వీరబల్లె /సుండుపల్లె (రాయచోటిటౌన్) : వీరబల్లె మండలం సానిపాయి, వంగిమళ్ల, సుండుపల్లె మండలంలోని రాయవరం గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వీరబల్లె మండలం ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, సుండుపల్లె ఎంపీపీ రాజమ్మ, వీరబల్లె జెడ్పీటీసీ శివరాం, సుండుపల్లె జెడ్పీటీసీ ఇస్మాయిల్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామసామి రెడ్డి, మండల కన్వీనర్ రహిమాన్ ఖాన్, వీఆర్ విద్యాసంస్థ అధినేత వీఆర్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు మోడం నాగభూషణం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, సానిపాయి సర్పంచ్ నేతి ఆంజనేయులు, సర్పంచులు గోపినాథరెడి మండల సచివాలయ కన్వీనర్ ముకుందపురం నరేష్, తహసీల్దార్ తులశమ్మ, ఎంపీటీసీ నేతి రెడ్డెమ్మ, రాయవరం సర్పంచ్ షరీఫ్, ఎంపీటీసీ రెడ్డెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం : మండలంలోని రాచపల్లి, కల్పనాయినిచెరువు గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం సర్పంచ్ వైష్ణవి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు సుస్మిత, ఇన్‌చార్జ్ తహసీల్దార్ అరవింద్ కిషోర్, ఎంపీడీఓ హైదర్‌వలి, ఈఓపీఆర్‌డీ ఉషారాణి, ఏపీఎం దేవసేన, వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు, ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ ద్వారకనాథరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులకు లబ్ధి

ఒంటిమిట్ట: అర్హులకు జగనన్న సురక్షతో లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రాచగుడిపల్లి సచివాలయంలో సర్పంచ్ కడప బాదుల్లాబి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గజ్జల శ్రీనివాసులరెడ్డి, మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, ఎంపీడీవో రెడ్డెయ్య, తహసీల్దార్ మాధవి లత, పాల్గొన్నారు.



సంబేపల్లె : లబ్ధిదారులకు ధృవపత్రాలను అందిస్తున్న డ్వామాపీడీ



రామాపురం: లబ్ధిదారులతో గడికోట మోహన్‌రెడ్డి



ఒంటిమిట్టలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి

సేవకు సలాం



తెలంగాణ రాష్ట్రానికెళ్లి పెన్షన్ పంపిణీ

గాలివీడు మండలం గోరాన్‌చెరువు గ్రామ వలంటీరు వినోద్ వైద్యం కోసం బెంగుళూరు, హైదరాబాద్ నగరాలకు వెళ్లిన వారికి అక్కడికే వెళ్లి పెన్షను అందిస్తున్నాడు. గ్రామానికి చెందిన బి.శివప్రసాద్ కరోనా సమయంలో హైదరాబాద్ నగరంలో ఓ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటుండగా వినోద్ సొంత ఖర్చుతో అక్కడికి వెళ్లి పింఛను అందించాడు. మరో వైపు ప్రజలకు ఈకేవైసీపై అవగాహన కల్పించడంలో చురుకైన పాత్ర పోషించాడు.

– గాలివీడు



హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో శివప్రసాద్‌కు పెన్షన్‌ను అందిస్తున్న వలంటీర్ వినోద్ (ఫైల్)

నా కోసం హైదరాబాద్ వచ్చాడు



కరోనా విపత్తులో నాకు ఆరోగ్యం బాగోలేకపోతే వైద్యం కోసం హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరా. నా గురించి తెలుసుకున్న మా వలంటీరు హైదరాబాద్‌కు వచ్చిమరీ పింఛను అందజేశాడు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను తీసుకురావడం అదృష్టంగా భావిస్తున్నాను.

– బి.శివప్రసాద్, గోరాన్‌చెరువు గ్రామం, గాలివీడు మండలం

ప్రాణాలను ఫణంగా పెట్టి సాయం..



కోవిడ్ సమయంలో సేవలు అందిస్తున్న వలంటీరు రెడ్డెయ్య

మండల పరిధిలోని చిన్నంపల్లె పంచాయతీలో వలంటీరుగా పనిచేస్తున్న ఏనుగుల రెడ్డయ్య ఉత్తమ సేవలు అందిస్తున్నాడు. కోవిడ్ తీవ్రంగా ఉన్న సమయంలో గ్రామంలోని ఏ. వెంకటసుబ్బమ్మకు కోవిడ్ సోకింది. ఆమెను బంధువులు, చుట్టుపక్కలవారు ఎవరూ పలకరించలేదు. వెంకటసుబ్బమ్మ తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో రెడ్డెయ్య ఆమెను అనంతరాజంపేట క్వారంటైన్ సెంటర్‌కు తరలించి ఆమె ప్రాణాలను కాపాడాడు.

– ఓబులవారిపల్లె

వలంటీరు లేకుంటే ప్రాణాలు పోయేవి



కరోనా సమయంలో నాకు కోవిడ్ సోకింది. చాలా ఆందోళన చెందా. తీవ్రంగా జ్వరం వచ్చింది. ఇరుగుపొరుగు, బంధువులు మా ఇంటి వైపు రాలేదు. మా వలంటీరు రెడ్డెయ్య వచ్చి ధైర్యం చేసి నన్ను అనంతరాజంపేట కొవిడ్ సెంటర్‌కు తరలించాడు. ఆ తర్వాత నేను కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి తిరిగివచ్చాను. మా కుటుంబం వలంటీరుకు రుణపడి ఉంటుంది.

– ఏ. వెంకటసుబ్బమ్మ, గృహిణి, చిన్నంపల్లె, ఓబులవారిపల్లె

ఆక్రమణల తొలగింపునకు మార్కింగ్

సాక్షి ఎఫెక్ట్..

నందలూరు(రాజంపేట) : నందలూరులోని సౌమ్యనాథాలయం రహదారిలో అంబేద్కర్ సర్కిల్(బస్టాండు)లోని ఆర్చి నుంచి నందలూరు పంచాయతీ సరిహద్దు వరకు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంపై రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. సర్పంచ్ జంబుసూర్యనారాయణ ఇది వరకే ఈ రోడ్డు ఆక్రమణలపై కలెక్టరుకు వినతులు ఇచ్చారు. సౌమ్యనాథాలయం టీటీడీలో విలీనమైన తర్వాత రోడ్డు విస్తరణ చేపడతారని అంతా భావించారు. పెరిగిన రద్దీ, ఇరుకు రహదారిలో రాకపోకలు ఇబ్బందికరంగా మారడంతో ఆ సారి కచ్చితంగా రోడ్డు విస్తరణ పనులు చేపడతారని అంతా అనుకున్నారు. ఈ నేపథ్యంలో సౌమ్యనాథాలయం వద్ద రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంపై ఈ 10న సాక్షిలో 'సర్కారీ జాగా..ప్రైవేటు పాగా' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనంతో రెవెన్యూ, ఆర్‌అండ్‌బీశాఖలో కదలిక వచ్చింది. ఈ విషయంపై తహసీల్దారు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా సర్వే జరుగుతోందని, ప్రభుత్వ జాగా స్థలం ఎంతవరకు ఉందో గుర్తించి మార్కింగ్ వేస్తున్నట్లు చెప్పారు.



ఆక్రమణలను పరిశీలించి, మార్కింగ్ వేయిస్తున్న రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారుల బృందం

ఆక్రమణల పరిశీలన

తహసీల్దారు వైఎస్ సత్యప్రకాశ్, ఆర్‌అండ్‌బీ అధికారులు శనివారం ఆర్చి నుంచి సౌమ్యనాథాలయం వైపున్న రోడ్డు ఆక్రమణలను పరిశీలించారు. గత నాలుగురోజులుగా రెవెన్యూ శాఖ సర్వే నిర్వహించి రోడ్డుకు ఇరువైపుల సర్కారీ జాగా ఎంతవరకు వుందో గుర్తించి మార్కింగ్ ఇచ్చారు. సర్వేలో ఆర్‌ఐ జి.సునీల్‌కుమార్, మండల సర్వేయరు ఓబయ్య పాల్గొన్నారు. కాగా సర్వేతో ప్రభుత్వ భూమి ఎంత మేరకు ఆక్రమణకు గురైందో తెలియడంతో నిర్మాణదారుల్లో ఆందోళన మొదలైంది. కొందరు రాజకీయ వత్తిళ్లు చేయించేందుకు తమ వంతుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

రైల్వేకోడూరు : మండలంలోని రాఘవరాజుపురం నుంచి బొజ్జవారిపల్లె వరకు వయా సారమాను పోడు మీదుగా ఈఏపీఎస్ నిధులు రూ.కోటి 90లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను శనివారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, బీసీ మానిటరింగ్ సభ్యులు సుబ్రమణ్యం, గోపి, సిద్దు, ఓబులరెడ్డి, నాగరాజా, క్రిష్ణారెడ్డి, వినోద్, రాజ, రాజారెడ్డి, రమణారెడ్డి, పాల్గొన్నారు.

ఖాతాదారుల సేవే లక్ష్యం

పుల్లంపేట: కెనరా బ్యాంక్‌కు వచ్చే ఖాతాదారులకు సరైన సౌకర్యాలు కల్పించడమే తమ ధ్యేయమని పుల్లంపేట బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్ రాజు అన్నారు. శనివారం ఆయన పుల్లంపేట కెనరా బ్యాంక్ ఖాతాదారులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మి, ఎస్‌బీవీడీ సభా సంస్థల కరస్పాండెంట్ నూకల శ్రీరాములు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు సుబ్బరాయుడు, నరసింహకుమార్ పాల్గొన్నారు.

శరవేగంగా సీసీ రోడ్డు పనులు

రాయచోటిటౌన్ : రాయచోటి రూరల్ పరిధి యండపల్లె సమీపంలోని భైరవస్వామి ఆలయానికి సిమెంట్ రోడ్డు వేస్తున్నారు. దాతల సహకారంతో చదును చేయడంతో పాటు జీజీఎంపీ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ పనులు వేగంగా సాగుతున్నాయి. పంచాయతీ రాజ్ డీఈ వెంకట రెడ్డి శనివారం రోడ్డు నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవో కాలనీని ఆదర్శకాలనీగా తీర్చిదిద్దుతాం

రాయచోటి అర్బన్ : ఎన్‌జీవో కాలనీలో వసతులు కల్పించి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన 20,21 వార్డుల్లోని కొత్తపేట, ఎన్‌జీవో కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాష, సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, జయరామిరెడ్డి, మహేశ్వరరెడ్డిలతో కలసి కాకతీయస్కూల్ లైన్, బాలాజీనగర్, చైతన్యస్కూల్ వీధి, ఎన్‌జీఓ కాలనీ, రామాలయంవీధి, హరినాథరెడ్డి కళాశాల వీధి, అబ్దుల్‌కలాంవీధి, రాజు బుక్ స్టాల్‌వీధి, శివరామాలయం, ప్రకాష్‌నగర్, హనుమాన్ నగర్, రామ్‌నగర్, సాయిరాంవీధి, మెయిన్ రాజు స్కూల్ వెనుక భాగం వీధుల్లో గడప గడపకు వెళ్ళి ప్రజలను ఎలకరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌జీఓ కాలనీలో తాగునీరు, రహదారులు, ఇతర అభివృద్ధి పనులను చేపడతామన్నారు. పార్కు అభివృద్ధి పనుల్లో భాగంగా యోగా చేసుకునేందుకు వీలుగా గజిబో, లైటింగ్ ఏర్పాట్లను పూర్తిచేయాలని కమిషనర్ గంగాప్రసాద్‌కు ఎమ్మెల్యే సూచించారు. తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, వైస్‌ఎంపీపీ జయపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కె.వి.నరసింహారెడ్డి, సుగవాసి ఈశ్వర్, కొలిమిచాన్‌బాషా, నేతలు బేపారి మహమ్మద్‌ఖాన్, వెంకట్రామిరెడ్డి, పల్లపు రమేష్, సుగవాసి శ్యామ్, విజయభాస్కర్, అమరనాథరెడ్డి, అనిల్‌రెడ్డి, గంగారెడ్డి, మాధవరం రమేష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, డీలర్ నాగేంద్ర, రవిరాజు, బహ్మానందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, షిర్డీ కళాశాల డైరెక్టర్ మనోజ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నరేష్, కో– ఆప్షన్ అయ్యవారురెడ్డి, హజరత్ ఖాదర్ వలీ, నాయకులు రత్నాకర్‌రెడ్డి, బార్ సిద్ధారెడ్డి, బి.నరసింహులు, కొత్తపల్లె ఇంతియాజ్ పాల్గొన్నారు.




దివ్యాంగుడు, వృద్ధురాలికి పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

దయాలసిస్ కేంద్రంలో బ్లడ్ సామర్థ్యం పెంచండి

రాయచోటిటౌన్ : ఏరియా ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రంలో బ్లడ్ సామర్థ్యం పెంచాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్‌కు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. శనివారం ఆయన ఆస్పత్రిలో తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 బెడ్ల నుంచి 16 బెడ్ల సామర్థ్యానికి పెంచామని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లై డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మదనపల్లె వైఎస్సార్ సీపీ పరిశీలకుడు హబీబుల్లాఖాన్, ఎంపీడీవో మల్‌రెడ్డి, 108 జిల్లా కో ఆర్డినేటర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

'కలియుగ పట్టణం' పోస్టర్ విడుదల

కడప ఎడ్యుకేషన్ : నాని మూవీ వర్క్స్ అండ్ రామ క్రియేషన్స్ పతాకంపై విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ హీరో హీరోయిన్లుగా రమాకాంత్‌రెడ్డి దర్శకత్వంలో కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్న కలియుగ పట్టణం సినిమా విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం అంజాద్‌బాష పేర్కొన్నారు. శనివారం కడప నగర శివార్లలోని కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష చేతుల మీదుగా ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ఈవెంట్‌కు డిప్యూటీ సీఎంతోపాటు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి, ఏపీ ఇండస్ట్రీస్ అడ్వైజర్ రాజోలి వీరారెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, ఆర్ఎల్‌టి గ్రూపు చైర్మన్ అమీర్‌బాబు, టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవర్ధన్‌రెడ్డి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చిన్నపురెడ్డి, నాగార్జున మోడల్ స్కూల్ చైర్మన్ శివశంకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండే సినిమాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. పోస్టర్ లాంచ్ చేసిన అనంతరం ఆయన ఆ చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. కళాశాల చైర్‌పర్సన్ కందుల రాజేశ్వరమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

మైనార్టీలకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

రాజంపేట : రాష్ట్రంలో మైనార్టీల అభ్యున్నతి కోసం నిరంతర కృషి చేస్తున్న ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా నియమితులైన రాజంపేట మండలపరిషత్ కో–ఆప్షన్ షేక్‌గౌస్ బాష ఆధ్వర్యంలో శనివారం మేడాభవన్‌లో రాజంపేట పరిసర ప్రాంత ముస్లింలు తరలివచ్చి ఎమ్మెల్యేను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు దివంగత సీఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి కృషి చేశారని, ఆయన బాటలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తున్నారన్నారు. ఏపీఈఆర్‌డీసీ స్టేట్ డైరెక్టర్ గండికోట గుల్జార్‌బాష మాట్లాడుతూ ప్రతిపక్షపార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారన్నారు. అటువంటి వారిని నమ్మనవసరంలేదన్నారు. రిటైర్డ్ పీడీ షామీర్‌బాష, ముస్లిం నేతలు మౌలానా, షేక్‌నజీర్, చాంద్, మహమ్మద్‌షరీఫ్, కమాల్‌బాష, ఉస్మాన్‌నగర్ యూత్ ఫయాజ్‌బాష, కరీముల్లా, హైదర్‌బాష, సయ్యద్‌కరీముల్లా, యూసఫ్, మున్నా పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిని సన్మానిస్తున్న ముస్లిం నేతలు

జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

రాయచోటిటౌన్ : జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి సూచించారు. స్థానిక డైట్ కేంద్రంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలపై పీఈటీ / పీడీలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న 6,7,8 తరగతి విద్యార్థులకు సంవత్సరానికి 28 పీరియడ్లు జీవన నైపుణ్యాలపైనే బోధించాలని సూచించారు. డైట్ అధ్యాపకురాలు శ్రీదేవి, రమేష్ బాబు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు తగవు

రాయచోటి : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిపై చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఆపాలని జడ్పీటీసీ కవిత, మాజీ జడ్పీటీసీ ఉపేంద్రనాథరెడ్డి టీడీపీ నేతలకు సూచించారు. శనివారం సంబేపల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ పాలనలో ఎన్నో అవకతవకలకు పాల్పడ్డ టీడీపీ నేత, మాజీ జడ్పీటీసీ నరసారెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాము ఆక్రమణలకు పాల్పడి ఉంటే ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. పెద్దబిడికి సర్పంచ్ వెకటరమణ, గోర్ల రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.